మానవత్వం చాటిన చిన్నారులు

అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న చిన్నారులు

కౌటాల, మే 29 : మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి చాయదేవి– సత్యనారాయణ గౌడ్ పెళ్లి రోజు సందర్భంగా బుధవారం వారి మనవళ్లు మానవత్వం చాటి అనాథ పిల్లలకు సహాయం అందించారు. తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లలకు తమ దగ్గర దాచు కున్న డబ్బులు, తల్లిదండ్రులను మరిన్ని డబ్బులు అడిగి వారికి క్వింటాల్ బియ్యం, నూనెక్యాన్, సబ్బులు, రెండు నెలల బాబుకు పాల డబ్బాలతో పాటు నిత్యవసరాలను అందించారు. ఇంత చిన్న వయసులో పెద్ద మనస్సుతో ఆదుకోవాలనే ఆలోచన పిల్లల్లో రావడం ఎంతో అభినంద నీయమని పలువు రు ఈ పిల్లలు చేసిన పనికి అభినందించారు. మండలానికి పలువురు ఆర్థిక సహాయం, మరికొంత మంది నిత్యవసర సరుకులను అందించారు. ఇక్కడ అద్వైత్, ఆరుష్, ఆరవ్, ఆధిత్రి, అభినందన్‌లున్నారు.

గడువులోగా దుస్తులు అందించాలి

కాగజ్‌నగర్, మే 29 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. బుధవారం మండలంలోని నజ్రుల్ నగర్‌లో మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్‌తో కలిసి పరిశీలించారు. వచ్చే నెల 12వ తేదీ నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నందున 5వ తేదీ లోపు దుస్తులు పంపిణీకి సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యశోద, సహాయ ప్రాజెక్టు మేనేజర్ భూమక్క, సమాఖ్య ప్రతినిధులున్నారు.

నూతన కోర్టు భవనం పరిశీలన

వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసులు

మందమర్రి, మే 29 : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి నూతన కోర్టు మంజూరైంది. బుధవారం పట్టణంలోని సింగరేణి సంస్థకు సంబంధించిన గతంలో సీఐఎస్ఎఫ్ క్యాంపుగా కొనసాగిన బ్యారక్ భవన సముదాయాన్ని మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, న్యాయశాఖ సిబ్బం ది, పలువురు న్యాయవాదులు, సింగరేణి అధికారులు , యూనియన్ నాయకులు భవనాన్ని పరిశీలించారు. సీఐఎస్ఎఫ్ క్యాంపు బ్యారక్‌లోని హాలు, భోజన హాలు, కార్యాలయ గదులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏవో రవీందర్, సూపరింటెండెంట్ మంజుల, సింగరేణి మందమర్రి ఏరియా ఎస్‌వోటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, సీనియర్ న్యాయవాదులు చింరజీవి, ఎండీ సందాని, ఆర్ఆర్ రాము లు, భుజంగరావు, ఎల్ శరత్‌బాబు, ముల్కల్ల కనకయ్య, అడిచెర్ల నాగేంద ర్, మేకల రాజన్న, సంతోష్‌గౌడ్, ఏ సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ, మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ ఉన్నారు.

'బడిబాట'ను విజయవంతం చేయాలి

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

విత్తనాల భ్యాగులను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మే, 29 : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే బడిబాట కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమం జిల్లాలో జూన్ 3 నుంచి 11 వరకు చేపట్టాలన్నారు. బడిబయట ఉన్న విద్యార్థులు, బడిమానేసిన విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో పట్టణాలలో బడిబాట ర్యాలీలు నిర్వహించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠ శాలల అభివృద్ధిలో భాగంగా పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జూన్ 2న నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికా రులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలె క్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణులతో, ఆసిఫాబాద్ ఆర్‌డీవో లోకేశ్వర రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయం 9గంటలలోగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేయా లని తెలిపారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్ర మానికి జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపా లనాధికారి రఫతుల్లా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విత్తనాలు ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు

విత్తనాల డీలర్లు, దళారులు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గల హసన్ ఫెర్టిలైజర్, శ్రీనివాస్ ఫెర్టిలైజర్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తనాల నిల్వలు, ధరల పట్టికలను పరిశీలించారు. ఆయా దుకాణాలలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులను విత్తన ధరలపై అడిగి తెలుసుకున్నారు. డీలర్లు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా వ్యవసాయశాఖ అధికారి క్రిష్ణారెడ్డి, ఆసిఫాబాద్ ఇన్‌చార్జి మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుమలేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు రక్షణ కల్పించడమే ధ్యేయం

రామగుండం సీపీ శ్రీనివాస్

రెస్క్యూ పరికరాలను పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ, డీసీపీ, ఏసీపీ

మంచిర్యాల ఏసీసీ, మే 29: ఎలాంటి ప్రతికూల పరిస్థితులలోనైనా ప్రజారక్షణే మా ధ్యేయమని రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో ఫ్లడ్ రెస్క్యూ బృందాలకు అందజేసే సేఫ్టీ పరికరాలను మంచిర్యాల కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆధ్వర్యంలో మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో కురుస్తున్న వర్షాలకు మంచిర్యాల జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురై ఆస్తి నష్టం, పశువుల ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. అలాగే మనుషులు వరదలలో చిక్కుకుని ఇబ్బందులకు గురి అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఇబ్బందులను ఎలాగైన అరికట్టాలని సీపీ ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెల్లగా ఫ్లడ్ రెస్క్యూ టీం కు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేయుటకు ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటితో 10 సెటర్ బోట్ విత్ 5 హెచ్‌పీ మోటర్, 10 లైఫ్‌బయోస్, 50 లైఫ్ జాకెట్స్, 5 మెడికల్ స్ట్రెచర్, 4 వుడ్ కట్టర్ పరికరాలు కొనుగోలు చేసి, మంచిర్యాల డీసీపీకి అందజేసినట్లు పేర్కొన్నారు. అలాగే 44 సభ్యులతో ఫ్లడ్ రెస్క్యూ టీం తయారు చేయడం జరిగిందని, చుట్టుపక్కల ఎక్కడ వరద సమస్యలు వచ్చిన అందుబాటులో ఉండి ప్రజల యొక్క ఆస్తి, ప్రాణాలను కాపాడుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రకాశ్, సీఐ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

35 శాతం లాభాల వాటా చెల్లించాలి

మాట్లాడుతున్న ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య

శ్రీరాంపూర్, మే 29 : సింగరేణి సంస్థ లాభాలు ప్రకటించి కార్మికులకు 35 శాతం లాబాల వాటా చెల్లించాలని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటీయూసీ అధ్యక్షుడు వీ సీతారామయ్య డిమాండ్ చేశారు. బుధవారం శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 3గనిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.29 వేల కోట్లు వెంటనే చెల్లించాలన్నారు. సింగరేణి లాభాలను ప్రభుత్వ ఖజానాకు దారిమల్లించడం వల్ల సంస్థ కార్మికులకు జీతాలు చెల్లించే పరిస్థితి లేకుండా పోతుందని ఆరోపించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు చెల్లించాల్సిన 29 వేల కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు బాగుపడాలంటే నూతన బొగ్గు గనులను తీసుకరావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచి కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా, సహాయ కార్యదర్శి కొమురయ్య, పిట్ కార్యదర్శి మురళీచౌదరి, రీజియన్ కార్యదర్శి అప్రోజ్‌ఖాన్, మైనింగ్ స్టాఫ్ కార్యదర్శి మారుపెల్లి బాగు, నాయకులు మోతె లచ్చన్న, గొల్లపల్లి రాంచందర్, మల్లిఖార్జున్, నాగేశ్వర్‌రావు, మల్లేష్, అంబాల రవి, రోమాజీ, గాజుల ప్రభాకర్, సురేశ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలకు సీఈఆర్ క్లబ్ ముస్తాబు

రెబ్బెన, మే 29 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో గల సీఈఆర్‌క్లబ్ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ముస్తాబవుతున్నట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 2వ తేదీ ఉదయం జీఎం కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు తెలంగాణ రన్, సాయంత్రం సీఈఆర్ క్లబ్‌లో స్టాల్స్ ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

రెబ్బెన, మే 29 : మండలంలోని తుంగెడ గ్రామానికి చెందిన డొంగ్రి బట్టయ్య (90) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. తుంగెడ గ్రామానికి చెందిన బట్టయ్య ఈ నెల 19వ తేదీన తుంగెడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డొంగ్రి శశిధర్ టాటా ఎస్ గోల్డ్ వాహనం ఢీ కొట్టడంతో బట్టయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం దవాఖానాకు తరలించారు. చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుమారుడు డొంగ్రి పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

నస్పూర్, మే 29 : అమ్మ ఆదర్శ పాటశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి , మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం అన్నారు. బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌తో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభంలోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. జూన్ 3 నుంచి 19 వరకు నిర్వహించనున్న 'బడి బాట'కు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ఇక్కడ డీఆర్‌డీవో కిషన్, డీఈవో యాదయ్య పాల్గొన్నారు.